క్లుప్తంగా

యాదాద్రిలో ఫతేషాపూర్, గోవర్ధనగిరి భజన బృందాలు

రఘునాథపల్లి: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో ఆరు నెలలకోమారు ఒక రోజు నిర్విరామంగా భజన సంకీర్తనలు చేసేందుకు మండలంలోని ఫతేషాపూర్, గోవర్ధనగిరి భజన బృందాలు ఆలయ అధికారుల వద్ద సమ్మతి తెలిపాయి. శుక్రవారం భజన బృందాలు యాదాద్రికి చేరుకొని ఆలయ ఈఓను కలిసి తిరుమలలో మాదిరిగా ఆరునెలలకోసారి ఒక రోజు భజన సంకీర్తనలు చేసేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆయా గ్రామాల భజన బృందాల ప్రతినిధులు తెలిపారు.

'దళితబంధు' అందించాలి



బచ్చన్నపేట: కులవృత్తిని నమ్ముకొని గ్రామాలను విడిచి అడవుల్లో జీవిస్తున్న నక్కల, పిట్టల సంఘం వారికి ప్రభుత్వం దళితబంధు పథకాన్ని వర్తింప చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలియా చిట్టిబాబు అన్నారు. శుక్రవారం జిల్లాలోని పలు గ్రామాల సమీపంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న కుటుంబాల వద్దకు వెళ్లి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ నాయకులకు ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకు వస్తామని ఆ తర్వాత మా బాధలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని చిట్టిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-3 ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

జనగామ రూరల్: తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-3 ఉద్యోగాల పోటీ పరీక్ష కోసం ఉచిత శిక్షణకు జిల్లా నుంచి 100 మంది అభ్యర్థులు శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఇస్మాయిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 60 రోజుల పాటు శిక్షణ ఉంటుందని అనుభజ్ఞులైన అధ్యాపకులచే బోధన ఉంటుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు ఉంటాయని అవకాశాన్ని జిల్లాలోని ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధులు, జైనులు, పార్శిలు, అర్హులని సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో ఎఫ్ 25లో సంప్రదించాలని అన్నారు. దరఖాస్తుకు ఈనెల 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నమోదు చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 9346951278, 9951933034 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అన్నదానం



జనగామ: 13వ వార్డు కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళరాజు కూతురు మల్లిగారి స్నేహిత పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు, వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు భీమ్‌రాజు ఉన్నారు.


ఆలయంలో..

పట్టణంలోని తహసీల్ ఆవరణ లక్ష్మీగణపతి దేవాలయం వద్ద సంకట చతుర్థశి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బజ్జూరి శ్రీధర్, కొత్తపల్లి ధనాసాగర్, గాజుల శేఖర్, కొత్తపల్లి ప్రకాష్ , నాగమల్ల సంతోష్ , కొత్తపల్లి సుధాకర్, బుక్క శ్రీధర్, చుక్కారపు శ్రీనివాస్, సహకారంతో అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

స్టేషన్‌ఘన్‌పూర్: అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని రెండో ఏఎన్ఎంలు అన్నారు. రెండో ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా ముందస్తుగా మండలంలోని రెండో ఏఎన్ఎంలను స్థానిక పోలీసులు ఉదయం అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం వారిని స్వయం పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా రెండవ ఏఎన్ఎంలు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకు ఐక్య ఉద్యమాలు చేస్తామన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో రెండో ఏఎన్ఎంలు డి.సునీత, వనజ, కవిత, ప్రేమలత ఉన్నారు.

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడిగా ఇస్సాక్



జనగామ రూరల్: ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జనగామ జిల్లా అధ్యక్షుడిగా పాకాల ఇస్సాక్‌ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర నాయకుడు అందె బీరన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇస్సాక్ మాట్లాడుతూ రైతులు, బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

నర్మెట: తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైనవని మండల వైద్యాధికారి కిషోర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతాదేవి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలకేంద్రంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించిన అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టాలని ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని , ఇతర పానీయాలు తాగించవద్దని తెలిపారు. ఏఎన్ఎంలు సునంద, కుల్సుం సుల్తానా, అమృత, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, శోభ, స్వరూపారాణి, సృజన, ఆశలు పాల్గొన్నారు.

గోపాల్‌పూర్‌లో..

బచ్చన్నపేట: పుట్టిన పాపలకు వెంటనే తల్లి ముర్రుపాలు పట్టించాలని, దీనితో పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మనోహర అన్నారు. మండలంలోని గోపాల్‌నగర్‌లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, భాగ్య, ఆయాలు అంబవ్వ, లక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

కొడకండ్ల: తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్షలాంటివని, ముర్రుపాలు అమృతంతో సమానమని, ఆరు నెలల వరకు తల్లిపాలు బిడ్డకు పట్టించాలని డాక్టర్ ప్రీతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పీహెచ్‌సీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సూపరువైజర్ సరళ, స్టాఫ్‌నర్స్ కవిత, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గర్భిణీ, బాలింతలు పాల్గొన్నారు.

ముర్రుపాలతోనే రోగనిరోధక శక్తి

దేవరుప్పుల: తల్లి ముర్రుపాలతోనే పిల్లలకు రోగ నిరోధక శక్తి లభ్యమవుతుందని మండల వైద్యాధికారిణి పూజిత పేర్కొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్లు శ్రీదేవి, అన్వరున్నీషా, అంగన్‌వాడీ టీచర్లు భాగ్య,సులోచన, శోభ, పద్మ, మాధవి,ఎఎన్ఎం సంపూర్ణ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

జనగామ రూరల్: తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని మండలంలోని వడ్లకొండలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం సూపర్‌వైజర్ ఎండీ నస్నే మున్నాసా, డాక్టర్ నమ్రత, లక్ష్మి, శారద పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రఘునాథపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలోని అంగన్‌వాడీ-12 సెంటర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి పాల్గొని మాట్లాడారు. సీడీపీఓ ఫ్లోరెన్స్, సర్పంచ్ అశోక్, ఎంపీటీపీ నీలమ్మ, టీచర్లు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: అవగాహన కల్పిస్తున్న ఫ్లోరెన్స్



నర్మెటలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ



జనగామ రూరల్: వడ్లకొండలో..



కొడకండ్ల: తల్లిపాల వారోత్సవాల ర్యాలీ



బచ్చన్నపేట: గోపాల్‌నగర్‌లో..



దేవరుప్పులలో..

ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేయడం హర్షణీయం



నినాదాలు చేస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సర్వత్రా హర్షణీయమని జెడ్పీటీసీ మారపాక రవి, స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. ఘన్‌పూర్ సీహెచ్‌సీని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు అసెంబ్లీలో సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో స్థానిక సీహెచ్‌సీలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రాజయ్య ఫ్లెక్సీలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు, ఎమ్మెల్యే రాజయ్యకు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ కందుల రేఖ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, లకావత్ చిరంజీవి, చింత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శివునిపల్లిలో..

రైతులకు రుణమాఫీ, ఘన్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని శివునిపల్లిలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు గుర్రం ఫాతికుమార్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. పృథ్వీ, రాజు, నవీన్, వంశీ, ఎల్లమ్మ, రజిత, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

- ఆల్ ఇండియా మహిళా అబ్జర్వర్ శాంతమ్మ పిలిప్పీన్



మాట్లాడుతున్న శాంతమ్మ పిలిప్పీన్

బచ్చన్నపేట: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పర్యవేక్షకులు, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ శాంతమ్మ పిలిప్పీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లి నాయకులతో ఆమె మాట్లాడారు. పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. అన్ని జిల్లాల్లో పర్యటించి పార్టీ పటిష్టతను గూర్చి తెలుసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, నాయకులు పిన్నింటి నారాయణరెడ్డి, సానిక రాజు, జంగిలి స్వామి, రాజేష్‌ఖన్నా, కిష్టయ్య, రమేష్, కరుణాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, ఎల్లారెడ్డి, రాంరెడ్డి, అయిలయ్య, భూపాల్‌రెడ్డి, సిద్దులు, అశోక్, భాస్కర్, మహాత్మాచారి పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం కేసీఆర్



చెక్కు అందజేస్తున్న కిరణ్‌కుమార్

జనగామ రూరల్: నిరుపేదల ఆరోగ్యానికి అండగా ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నిలుస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రానికి చెందిన రాజిరెడ్డి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుండగా వారి కుటుంబానికి అండగా సీఎంఆర్ఎఫ్ నిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును అందజేశారు. అలాగే జనగామ మండలంలోని పసరమడ్ల గ్రామానికి చెందిన శివకుమార్ తాటి చెట్టుపైనుంచి పడి తీవ్రగాయాలు కాగా పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. 2వార్డు కౌన్సిలర్ అనిత, నాయకులు ప్రభాకర్, సిద్దుగౌడ్, లక్ష్మణ్, మురళి కృష్ణ, శ్రవన్, ఉదయ్, వేణు, రాజు, అజయ్, సర్పంచ్ శివరాత్రి స్వప్న రాజు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల ముందస్తు అరెస్టు



స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో జీపీ కార్మికులు



నర్మెటలో..

సాక్షి నెట్‌వర్క్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు శుక్రవారం పాలకుర్తిలో చేపట్టిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు క్యాంపు కార్యాలయం ముట్టడి సందర్భంగా పలు మండలాల్లోని జీపీ కార్మికులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రతీకగా నిలిచిన పాలకుర్తి గడ్డలో అక్రమ అరెస్టులతో పాలకవర్గాలు ప్రజాఉద్యమాలను ఆపలేరని అన్నారు.

ఆలయంలో శ్రావణమాస పూజలు



రఘునాథపల్లి: మండల కేంద్రంలోని శ్రీమహదేవ స్వామి ఆలయంలో అధిక శ్రావణమాసంను పురష్కరించుకొని శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ దంపతులు కూరెళ్ల పెద్ద ఉపేందర్-రేణుకల ఆధ్వర్యంలో వేద పండితులు పిండిపోలు శ్రీనివాస్‌శర్మ మంత్రోచ్చారణాలతో శివపార్వతులకు మహిళలు 33 వాయినాలతో అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొని పూజలు చేశారు. పోషనాథం, శంకర్‌లింగం, లింగయ్య , మహిళలు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి



పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న గీతకార్మికులు

చిల్పూరు: గౌడ కులస్తులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి కల్లుగీత కార్మికులకు భద్రత కల్పించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య డిమాండ్ చేశారు. పాపన్న 373వ జయంతిని పురస్కరించుకుని సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రను శుక్రవారం మండలంలోని శ్రీపతిపల్లి, లింగంపల్లి, మల్కాపూర్, రాజవరం, చిన్నపెండ్యాలలో చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు గనగోని రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉప్పలయ్య, వెంకటమల్లయ్య మాట్లాడారు. లింగపల్లి గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సంఘం గ్రామ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ కంకటి రాజన్న-రాణి దంపతులు ముందుకు వచ్చారు. తాళ్లపల్లి సమ్మయ్య, క్రాంతి, రంగు రవి, ఉమ్మగోని రాజు, శ్రవణ్, గద్దం శివ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులతో సోమసుందర్

దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాల పూర్వ వైభవం కోసం ప్రభుత్వంతోపాటు దాతలు కల్పిస్తున్న సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బజ్జూరి అశోక్ సూచించారు. శుక్రవారం మండలంలోని ధర్మాపురం ప్రాథమిక పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులకు రియల్‌ఎస్టేట్, బీఆర్ఎస్ మండల నాయకుడు ఏల సోమసుందర్ షూలను పంపిణీ చేశారు. నిరుపేదల పిల్లలకు నిలయాలుగా మారిన విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న దాత ఎల సోమసుందర్‌ను పాఠశాల యాజమాన్యం, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. హెచ్ఎం రాము, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రమేష్‌శర్మ, .పాఠశాల చైర్మన్ భారతమ్మ, ఉపాధ్యాయులు విజయ్‌పాల్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

స్టేషన్‌ఘన్‌పూర్: రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని సముద్రాల సర్పంచ్ గుండె విమలనర్సయ్య, ఎంపీటీసీ పడిశాల సుగుణవెంకటేష్ అన్నారు. మండలంలోని సముద్రాల గ్రామంలోని పెద్ద చర్చి కాలనీలో రూ.2.10 కోట్లతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్, ఎంపీటీసీ కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. వార్డు సభ్యులు, నాయకులు భాస్కుల మేరీ, ప్రశాంత్, గుండె ఎల్లయ్య, కట్ల రాజు, డాక్టర్ ఓరుగంటి శ్రీనివాస్, తాడెం రమ్యక్రిష్ణ, కత్తుల యాదమ్మ, భాస్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జనగామ రూరల్: జనగామలోని మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో మండలంలోని ఓబుల్‌కేశవాపూర్ జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ర్యాంకులు సాధించారని హెచ్ఎం వీరాంజని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పీఈటీ హన్మంతరావు అభినందించారు. అండర్-14లో 400 మీటర్ల పరుగు పందెంలో 8వ తరగతి విద్యార్థిని బి.ఉమామహేశ్వరీ మొదటి స్థానం, 100 మీటర్ల పరుగు పందెంలో 9వ తరగతి విద్యార్థి గణేష్ ద్వితీయ స్థానం సాధించారు.

సంక్షిప్త సమాచారం

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

జనగామ రూరల్: ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరాలని కోరుతూ అసెంబ్లీలో చర్చించాలని హైదరాబాద్ వెళ్తున్న సీపీఎం, సీఐటీయూ, మెడికల్ ఉద్యోగ సంఘాల నేతలను ప్రభుత్వం అరెస్ట్ చేయించడం అప్రజాస్వామికం అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి అన్నారు. శుక్రవారం నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి జనగామ స్టేషన్‌కు తరలించారు.

గుంతల పూడ్చివేత

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ నుంచి రైల్వే గేట్ వరకు వెళ్లే రహదారిలో ఏర్పడిన గుంతలను ఫతేషాపూర్‌కు చెందిన మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ షబ్బీర్ పూడ్చి వేశారు. గుంతలతో ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి తన సొంత డబ్బులతో డస్ట్ పోయించి షబ్బీర్ పారపట్టి గుంతలు పూడ్చి ప్రశంసలు అందుకున్నాడు.

ఎల్‌ఓసీ అందజేత

లింగాలఘణపురం: కుందారం గ్రామానికి చెందిన బైరు చంద్రమౌళి కిడ్నీ సమస్యతో నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా శుక్రవారం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.లక్ష ఎల్‌ఓసీని అందజేశారు.

నర్మెట తహసీల్దార్‌గా వెంకన్న

నర్మెట: మండల నూతన తహసీల్దార్‌గా మున్నూరి వెంకన్న శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల ప్రక్రియలో భాగంగా నర్మెట తహసీల్దార్ పారునంది శ్రీనివాస్ నల్లగొండ జిల్లా తిప్పర్తికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో సూర్యాపేటలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన వెంకన్న నర్మెటకు వచ్చారు.

తహసీల్దార్‌కు శుభాకాంక్షలు

రఘునాథపల్లి: మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.యుగేందర్‌ను శుక్రవారం పలు గ్రామాల బీఆర్ఎస్ యూత్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూల బోకే అందజేసి సత్కరించారు.

గ్రామాభివృద్ధికి కృషి

బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని సర్పంచ్ మల్లవరం దివ్య అన్నారు. శుక్రవారం గ్రామంలోని శ్రీ సిద్దేశ్వర శాలివాహన సంఘం కమ్యునిటీ భవన నిర్మాణానికి 150 గజాల భూమిని ఉచితంగా అందించారు. అట్టి భూమిని సొసైటీ పేరున రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలను అందజేశారు. సొసైటీ సభ్యులు సర్పంచ్ దంపతులను శాలువాలతో సన్మానం చేశారు. అరవింద్‌రెడ్డి, కృష్ణమూర్తి, చంద్రయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

తరిగొప్పుల: మండలంలోని అబ్దుల్‌నాగారంలో ఇటీవల మృతి చెందిన కావటి కొమురయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ రూ. 10 వేల ఆర్థికసాయం అందించారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పల్లగుట్టలో..

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టకు చెందిన దార భాస్కర్ (45) శుక్రవారం గుండె పోటుతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి , రత్నాకర్‌రెడ్డి, బొట్టు చేరాలు, గట్టయ్య ఉన్నారు.

ధరణిలో మార్పులు చేయాలి

బచ్చన్నపేట: రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ధరణి పోర్టల్‌లో మార్పులు చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా నాయకుడు బొడ్డు ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన తహసీల్దార్ విశాలాక్షిని ఆయన శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను పరిష్కరించడంలో ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. నాయకులు పాల్గొన్నారు.

రేపు ఉచిత నేత్ర వైద్యశిబిరం

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్, శివునిపల్లి లయన్స్‌క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ వారిచే ఈనెల 6న డివిజన్ కేంద్రంలోని డాక్టర్ ఆర్‌డీ చారి శ్రీసాయి ఆస్పత్రిలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించనున్నట్లు క్లబ్ జోన్ చైర్మన్ ఆమంచ మధుసూదన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నేత్ర వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎన్నిక

పాలకుర్తి: కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ మహిళ విభాగం అధ్యక్షురాలిగా గూడూరు గ్రామానికి చెందిన జిట్టబోయిన వెంకటలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్లు ఢీకొని ఇద్దరికి గాయాలు

లింగాలఘనపురం: జనగామ-సూర్యాపేట రహదారి క్లాం వంతెన(ఫ్లైఓవర్)వద్ద రెండు కార్లు ఢీకొన్న ఘటనలో శుక్రవారం రాత్రి ఇద్దరికి గాయాలయ్యాయి. మహబూబాబాద్ నుంచి టయోటా ఇటియోస్ కారులో హైదరాబాద్ వాసి శ్రీకాంత్, జనగామ నుంచి నెల్లుట్లకు స్విఫ్ట్ డిజైర్ కారులో మబ్బు మల్లేష్ వస్తుండగా ప్రమాదవశాత్తు ఇరువురు కార్లు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఇరువురికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జనగామకు తరలించారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

బచ్చన్నపేట: విద్యుదాఘాతంతో చూడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని నారాయణపురంలో శుక్రవారం జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరా ప్రకారం..గ్రామానికి చెందిన రైతు బంద్రు నర్సయ్య అదే గ్రామానికి చెందిన రామకృష్టారెడ్డి వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నాడు. నర్సయ్య చూడి గేదె మేత మేసుకుంటూ పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడంతో కరెంట్‌షాక్‌తో అక్కడికక్కడే మృతిచెంది. గేదె విలువ రూ.80 వేలు ఉంటుందని నిరుపేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ రవీందర్ రెడ్డి, వైఎస్ ఎంపీపీ అనిల్‌రెడ్డి కోరారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

చిల్పూరు: పశువులకు గాలింకుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి ఎస్ఎల్ మనోహర్ తెలిపారు. మండలంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. మండల కేంద్రంలోని చింతకుంట్ల నరేందర్‌రెడ్డి డెయిరీ ఫామ్‌లో మల్కాపూర్ పశువైద్యాధికారి ముడికె అనేష్‌తో కలిసి పశువులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కువ పశువులు ఉన్నచోటికి సిబ్బంది వస్తారని గ్రామాల్లో మాత్రం పశువైద్యశాలకు తీసుకువచ్చి టీకాలను వేయించాలన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నష్కల్‌లో..

వానాకాలం సీజన్‌లో పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు రైతులు వేయించాలని సర్పంచ్ కర్ణకంటి స్వప్నవెంకటేష్ అన్నారు. మండలంలోని నష్కల్‌లో శుక్రవారం మల్కాపూర్ పశువైద్యాధికారి ముడికె అనేష్ ఆధ్వర్యంలో గాలికుంట నివారణ టీకాల కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పశుపోషణలో జాగ్రత్తలు తీసుకోవాలి

రఘునాథపల్లి: పశుపోషణలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నిడిగొండలో పశువులకు గాలికుంటు, చర్మ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు, మందులు వేస్తున్నామన్నారు. సర్పంచ్ బిర్రు లక్ష్మీనర్సింహులు, విజయడైరీ అధ్యక్షుడు జ్యోతి కృష్ణ, వైద్య సిబ్బంది సంయుద్దిన్, గోపాలమిత్ర యాకన్న, జెవిఓ, పశుమిత్రలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం



జనగామ రూరల్: విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్‌రావు అన్నారు. శుక్రవారం ఈనెల 12వ తేదీన నిర్వహించబోయే ధర్నా వాల్‌పోస్టర్‌ను పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. నాయకులు ఆకుల శ్రీనివాస్,లక్ష్మయ్య, దివాకర్ రెడ్డి, సత్తయ్య, రవి, నాయకులు పాల్గొన్నారు.